**07-09-2023**

# నవరత్నాలు-వైయస్సార్ రైతు భరోసా రైతుల పాలిట అమృతఫలం నాడు-నేడు

దేశంలో వ్యవసాయ రంగం అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి చెందకపోవడానికి ప్రధాన కారణం, పాలకుల నిర్లక్ష్యమేనని పలువురు వ్యవసాయ నిపుణులు అంటున్నారు. అందరికీ అన్నం పెట్టే రైతన్నలు, అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకోవడం గతంలో ఎక్కువగా జరిగేది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నియమింపబడిన స్వామినాథన్ కమిషన్ సిఫారసులను, ఏ పాలకులు చిత్తశుద్ధితో అమలు చేయకాదని, రైతన్నల నేటి దుస్థితికి కారణమని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి ప్రధాన ఆటంకంగా ఉన్న "దున్నేవానికి భూమి లేకపోవడం" అనే సమస్యను ముందుగా పరిష్కరించాలి. పేదలు, బడుగు బలహీన వర్గాలే ప్రధానంగా భూమిని దున్నేవారు. కానీ వారంతా భూమిలేని నిరుపేదలుగా ఉన్నారు. అందుకే ముందు వ్యవసాయాభివృద్ధి జరగాలంటే, భూమిపై ఆధారపడి, కష్టించి పనిచేసే పేదలు, బడుగు బలహీన వర్గాల శ్రామికులకు భూ పంపకం జరగాలి. అసలు వ్యవసాయం చేయని కొద్ది కుటుంబాల చేతుల్లోనూ, వారి బినామీ పేర్లతోనూ, వందల వేల ఎకరాలు ఉండటం జరిగింది. కష్టించి వ్యవసాయం చేయాలనుకునే నిమ్న కులాలు పేద వర్గాలుకు మాత్రం అసలు వ్యవసాయ భూమి లేకపోవడం కారణంగా, కేవలం కొందరు వ్యవసాయ కూలీలుగాను, మరికొందరు కౌలు రైతులు గాను ఉండిపోవడం జరుగుతున్నది. ఏపీలో గతంలోనే కోనేరు రంగారావు కమిషన్ ప్రతి భూమిలేని నిరుపేద కుటుంబానికి, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని చేసిన సిఫారసును, నాటి కాంగ్రెస్తో పాటు, ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కాయకష్టం చేస్తూ వ్యవసాయ కూలీలుగా ఉన్న పేదలు, చాలా భారంగా బతుకులీడుస్తున్న, బడుగు బలహీన వర్గాలకు ఏ ప్రభుత్వాలు సరిగా భూపకం చేయకపోవడం, అరకొరగా చేసినా, వ్యవసాయం లాభసాటిగా లేదు. చిన్న, సన్నకారు రైతులను ఆదుకొని ప్రోత్సహించకపోవడంతో, వ్యవసాయ రంగం కుదేలవుతూ వస్తున్నది.

నాడు సకాలంలో నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం, రైతులకు పంట సాయం ఇన్పుట్ సబ్సిడీఇవ్వకపోవడం, వ్యవసాయ పరికరాలతో పాటు ఎరువులు, పురుగు మందులు కనీస సబ్సిడీ ధరలతో అందించకపోవడం, తీరా పంట చేతికొచ్చిక సరైన గిట్టుబాటు ధర రాకపోవడం, ప్రభుత్వాలు కనీస మద్దతు ధర నిర్ణయించి, తామే రైతుల నుండి పంటనంతా కొనుగోలు చేయకపోవడం, అలాగే తక్కువ వడ్డీలకు బ్యాంకులనుండి రుణ సదుపాయం కల్పించకపోవడం వల్ల రైతులకు మేలు చేసే గట్టి చర్యలను ఆనాటి ప్రభుత్వాలు సరిగా తీసుకోలేదు. దానితో నాటి రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల, మధ్య దళారీల బారినపడి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, వ్యవసాయం చేసినా చివరికి పంటకు కనీస మద్దతు ధర రాకపోవడంతో, మధ్య దళారీలకు ఎంతకోకంతకు పంటలను తెగ నమ్ముకుని, అప్పుల పాలై, ఎన్నో రైతు కుటుంబాలు చితికిపోయాయి. రైతులు అప్పుల బాధకు తాళలేక కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు.

ఆనాటి రైతుల దుస్థితిపై ఈ అన్ని విషయాలను పరిగణలోనికి తీసుకొని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గత పాలకులకు భిన్నంగా, వ్యవసాయం దండగని ఏ రైతు అనుకోకూడదు... ప్రతి రైతు సంతోషంగా ఓ పండుగలా భావించి వ్యవసాయం చేయాలంటూ... తన నవరత్న పథకాలు అమలులో భాగంగా రైతులకు గొప్ప అమృత ఫలంగా ఉపయోగపడేలా వైయస్సార్ రైతు భరోసా పథకం తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సొంత భూమి దారులకు గాని, పంట సాగుదారు హక్కు పత్రాలు పొందిన కౌలు రైతులు, అలాగే అటవీ మరియు దేవాదాయ భూములను సాగు చేసే అన్నీ రకాల రైతులందరికీ ఏటా మూడు విడతల్లో రూ 13,500 రైతు భరోసా క్రింద, వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ పంట వేసే సమయంలో రూ 7,500 ఖరీఫ్ పంట కోత సమయంలో లేదా రబీ పంట అవసరాల కోసం రూ. 4,000 పంట ఇంటికి వచ్చే

సమయాన జనవరి -ఫిబ్రవరి నెలలో రూ 2,000 చెప్పును ప్రభుత్వం నగదు బదిలీ చేయాటం జరుగుతుంది.

సెప్టెంబర్ 1, 2023న వివిధ సామాజిక తరగతులకు చెందిన అన్ని రకాల కౌలు రైతులకు అనగా పంట సాగుదారుగా హక్కు పత్రాలు (సి సి ఆర్ సి) పొందిన మరియు అటవీ, దేవాదాయ భూములు చేస్తున్న కౌలు రైతులు 1,46,324 మందికి, ఐదో ఏడాదిలో తొలి విడతగా రూ 7,500 చొప్పున వైయస్సార్ రైతు భరోసా సాయంగా రూ 109.74 కోట్లు జగనన్న బటన్ నొక్కి, వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. దీనితో పాటు 2023 మే నుండి ఆగస్టు వరకు సంభవించిన అకాల వర్షాలు, వరదలు వల్ల నష్టపోయిన 11,373 మంది రైతు అన్నలకు రూ 11,01,54,077 ఇన్పుట్ సబ్సిడీ సాయం కూడా కలిపి, రూ 120.75 కోట్లను వారి ఖాతాలలో జమ చేయడమైనది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ, కౌలు రైతులకు చేయని సాయం మన మానవీయ సీఎం జగనన్న చేసినట్లైనది. ఇటీవల వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం కింద రూ 38 కోట్లు ఇప్పటికే జగనన్న ప్రభుత్వం అందించిన విషయం మనందరికీ తెలుసు. నేడు జమ చేస్తున్న లబ్ధితో పాటు సొంత భూమి గల రైతులతో పాటు అన్ని సామాజిక తరగతులకు చెందిన కౌలు రైతులందరికీ కలిపి, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ 3,943 కోట్లను రైతు భరోసా కింద జగనన్న ప్రభుత్వం చెల్లించడమైనది.

ఈ 50 నెలల జగనన్న పాలనలో వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ ద్వారా అందించిన మొత్తం సాయం రూ 31,005 కోట్లు గా ఉంది. మ్యానిఫెస్టోలో ఏటా రూ. 12,500 రైతు భరోసా క్రింద ఇస్తామని, ఎన్నికల ప్రణాళికలోవాగ్దానం చేసినప్పటికీ, అదనంగా మరో వెయ్యి కలిపి రూ 13,500 రైతుల కందించడం అనేది జగనన్నకు మేలు చేయాలనే ఆలోచనకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంటల నష్టపరిహారాలను నేడు జమ చేసిన రూ 11.01 కోట్లతో కలిపి, జగనన్న అధికారంలోకి వచ్చిన నాటి నుండి అందించిన పరిహారం రూ 22.85 లక్షల రైతన్నలకు, మొత్తం ఇన్పుట్ సబ్సిడీ రూ 1,977 కోట్లు గా ఉన్నది. ఇలా రైతుల పక్షపాతిగా, అన్ని విధాల మేలు చేస్తూ, కంటికి రెప్పలా ఆదుకుంటున్న జగనన్న ప్రభుత్వాన్ని, బాబు, పవన్, పచ్చ మీడియాలు విమర్శించడం దుర్మార్గం అంటూ రైతు నేతలు ఆవేదన చెందుతున్నారు.

గతంలో రైతన్నలకు సకాలంలో సాయం చేయాలనే ఆలోచన చంద్రబాబుకి ఉండేది కాదు. రూ 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తానని, ఎన్నికల ముందు మాటిచ్చి, కేవలం రూ 15,000 కోట్లు మాత్రమే విదిల్చి దిగిపోయాడు. పంటల బీమా రైతులతోనే కట్టించిన, బీమా క్లైములు ఎప్పుడొస్తాయో ఎంతోస్తాయో తెలియని దుస్థితి నాడు నెలకొంది. ఈ-క్రాప్ లేదు.... అశాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా.... రైతులు అటు ఆఫీసుల చుట్టూ దళారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఆనాడు ఏ రోజు ఎంఎస్పీ దక్కలేదు. అప్పట్లో కేవలం రూ 8,000 కోట్ల ధాన్యము. కొన్నప్పటికి చెల్లింపులు ఎప్పుడొస్తాయో, ఎంత వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి... లేబర్ ట్రాన్స్పోర్టు సంగతి దేవుడెరుగు... గన్ని బ్యాగులకు కూడా దిక్కులేని దుస్థితి... మిల్లర్ల, దళారుల చేతులు తడపాల్సిన వైనం... అలాగే వేళా పాల లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా... లో నాణ్యతలేని కారణంగా మీటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన దయనీయ స్థితి నాడు నెలకొన్నది.

ఉచిత విద్యుత్తును నీరు గారుస్తూ, రూ 8845 కోట్ల బకాయిలు పెట్టి, చంద్రబాబు దిగిపోయాడు. ఎన్నికల ముందు వరకు సబ్సిడీ లేదు--- ఆ తరువాత రూ 2 లకే యూనిట్ విద్యుత్తు ఇస్తామని చెప్పి రూ 451.77 కోట్లు ఎగ్గొట్టి దిగిపోయిన దుస్థితి నాడు నెలకొన్నది. రైతులకు ఇచ్చిన సబ్సిడీ అరకొర మాత్రమే. అది కూడా కొద్ది మంది రైతులకు ట్రాక్టర్లు ఇచ్చారు. డీలర్లతో కొమ్ముకై, స్కీముల పేరుతో స్కాములు చేశారు. సమయానికి ఏనాడు విత్తనాలు అందించలేదు. అందించినవి కూడా నాసిరకం విత్తనాలు. రైతులు క్యూ లైన్ లలో నిలబడి తీసుకోవాల్సిన పరిస్థితి నాడు నెలకొన్నది. రైతుల సున్నా వడ్డీ కింద రూ 1,180 కోట్ల వడ్డీ బకాయి పెట్టి, పథకాన్ని నిర్వీర్యం చేశారు. నాసిరకపు విత్తనాలు, కల్తీ పురుగు మందులు, ఎరువులతో తమ కనుకూలమైన కంపెనీల ద్వారా లబ్ది పొందటం, ఇలా రైతుల్ని అన్ని విధాల నిలువు దోపిడీ చేసి, నష్టపరచడానికి బాబు పాలనంతా సాగింది.

జగనన్న ప్రభుత్వం మాత్రం వైయస్సార్ రైతు భరోసా ద్వారా 52.57 లక్షల మందికి రూ 31,005 కోట్లు, ఉచిత పంటల భీమా ద్వారా 54.48 లక్షల మందికి రూ 7,802 కోట్లు, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద 22.85 లక్షల మందికి, రూ 1,977 కోట్లు ఇచ్చారు. రైతులకు ఉచితంగా గన్ని బ్యాగులు ఇచ్చి, లేబర్ ట్రాన్స్పోర్ట్ జగనన్న ప్రభుత్వమే భరిస్తూ, కల్లం వద్దే 32.78 లక్షల మంది రైతుల ధాన్యాన్ని రూ 58,855 కోట్లు వ్యయంతో కొనుగోలు చేసారు. అలాగే గత బాబు ప్రభుత్వం ధాన్యం సేకరణ బకాయిలు రూ 960 కోట్లు రైతులకు ఈ ప్రభుత్వం చెల్లించింది. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ, ఫీడర్లు సబ్స్టేషన్ల ఆధునీకరణ, గత ప్రభుత్వా బకాయిలు, ఆక్వా రైతుల కరెంటు సబ్సిడీ, శనగ రైతులకు బోనస్, విత్తన సబ్సిడీ, 0 వడ్డీ రుణాలు ఇలా మొత్తం 16 రకాల పథకాలకు కలిపి, నాలుగేళ్ల రెండు నెలల్లో రైతు సంక్షేమం కోసం, వ్యవసాయ రంగానికి జగనన్న ప్రభుత్వం చేసిన వ్యయం రూ 1,70,845 కోట్లు.

ఈ విధంగా అన్ని రకాలుగా రైతులకు మేలు చేస్తూ ఆదుకుంటున్న జగనన్న రైతు సంక్షేమ ప్రభుత్వమే, మళ్లీ రావాలంటూ రైతులంతా కోరుకుంటున్నారు. ఒక్కసారి అంటున్న పవన్ కళ్యాణ్ మాకొద్దంటున్నారు రైతులంతా... ఇప్పటికే 14 సంవత్సరాలు సీఎంగా ఉండి, అన్ని విధాల వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించి, ఏమాత్రం రైతులను బాగు చేయలేని వ్యక్తి , మళ్లీ ఇప్పుడు చివరిసారిగా అవకాశం ఇవ్వమంటున్న చంద్రబాబును ప్రజలు వద్దంటున్నారు. ఎన్నిసార్లైనా సీఎం గా మాకు జగనన్నే కావాలంటూ రైతులతో పాటు, ప్రభుత్వ పథకాల ద్వారా అన్ని విధాలుగా లబ్ధి పొందుతున్న ప్రజలందరూ ముక్తకంఠంతో స్వాగతిస్తున్నారు.

అంకంరెడ్డి నారాయణమూర్తి
నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్
PH-7901691153